క్లుప్తంగా

మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అశోక్



చెన్నారావుపేట : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన నిమ్మనబోయిన అశోక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్టపల్లి సంజీవన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మీడియాతో అశోక్ మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా..



నెక్కొండ : బీజేపీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చేతుల మీదుగా వేణుగోపాల్‌రెడ్డి సోమవారం నియామక పత్రం అందుకున్నారు. పార్టీ బలోపేతానికి మండల ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా కృషి చేసినందుకు వేణుగోపాల్‌రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించామని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు రవికుమార్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ నర్సింహరాములు, జిల్లా నాయకుడు రేసు శ్రీనివాస్, రాణాప్రతాప్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా..



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన ల్యాదల్ల ఆనందం (చిన్ని)ను విలీన గ్రామాలకు (15, 16, 17 డివిజన్ల) ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా నియమించినట్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేదాసి మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విలీన గ్రామాల్లో సమితి బలోపేతానికి కృషి చేస్తారనే నమ్మకంతో నియమించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు పాలు, బిస్కెట్లు పంపిణీ



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాబిన్‌హుడ్ ఆర్మీ వాలంటీర్లు సోమవారం హార్లిక్స్, పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్ నితీశ్ మాట్లాడారు. విద్యార్థులకు బ్యాగ్‌లు, సైకిళ్లు, ఇతర పరికరాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత రాజు, నవీన్, చెట్టె రమేశ్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడి మృతి



దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బీరం గురువారెడ్డి (90) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారెడ్డి గతంలో తిమ్మంపేట పీఏసీఎస్ చైర్మన్‌గా 10 ఏళ్లపాటు సేవలు అందించారు. గురువారెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, సీపీఎం నాయకులు ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, శ్రీధర్, సుధాకర్, మొగిలి, సంజీవరెడ్డి, సాంబయ్య నివాళులర్పించారు.

నివాళి

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేటకు చెందిన పెండ్లి రవి సోమవారం గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోతు పత్తి నాయక్, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, సొసైటీ చైర్మన్ మురహరి రవి, కుమారస్వామి నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి తల్లికి..

దామెర : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆలేటి లింగమూర్తి తల్లి రామక్క మృతి చెందగా ఆమె మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, కృష్ణమూర్తి, రాజు, కుమారస్వామి, సంపత్, సంతోశ్, మొగిలి ఉన్నారు.

వినియోగంలోకి వచ్చేదెన్నడు..?

● రూ.29.10 లక్షలతో గోదాం నిర్మాణం

ఖానాపురం : రైతులు పంటల సాగుకు అవసరమైన ఎరువుల కోసం మండల కేంద్రానికి రావాల్సి ఉండేది. సీజన్‌లో ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉండగా గత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని మనుబోతులగడ్డలో గోదాం నిర్మాణం చేపట్టారు. దాదాపుగా పూర్తి అయింది. కానీ అందుబాటులోకి తీసుకురావడంలో అనుమతుల పేరిట అధికారులు కాలయాపన చేస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలానికి ధాన్యాగార కేంద్రంగా గుర్తింపు ఉంది. పాకాల ఆయకట్టు కింది 29 వేల 500 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. ఇందులో ఖానాపురం మండలంలో అధికంగా వరి సాగు అవుతోంది. వరి సాగు సమయంలో రైతులు ఖానాపురం సొసైటీ పరిధి నుంచి యూరియా, ఇతర ఎరువులను కొనుగోలు చేయడం పరిపాటి. మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండాలకు చెందిన రైతులు ఖానాపురం వచ్చి యూరియా బస్తాలను కొనుగోలు చేయాల్సి రావడం ఇబ్బందిగా ఉండగా సమస్యను రైతులు గతంలో నాటి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఖానాపురం సొసైటీ నుంచి గోదాం నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. దీంతో రూ.29.10 లక్షలతో పాలకవర్గం గోదాం నిర్మాణం చేపట్టింది. ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకుని అందుబాటులోకి రావడానికి సిద్ధంగా ఉంది. కానీ అనుమతులు తీసుకోవాల్సి ఉందంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతుండటంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గోదాంను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. రబీలో రైతులకు ఎరువులు ఇక్కడి నుంచే అందించాలని రైతులు కోరుతున్నారు.



మనుబోతులగడ్డలో నిర్మించిన గోదాం

సమయం పడుతుంది

గోదాం నిర్మాణంలో పనులు మిగిలి ఉన్నాయి. ఈనెలాఖరులోపు కాంట్రాక్టర్ల నుంచి స్వాధీనం చేసుకుని గ్రామ పంచాయతీకి పన్ను కట్టి వ్యవసాయ శాఖ నుంచి అనుమతి తీసుకుంటాం. జూన్ వరకు సమయం పట్టే అవకాశం ఉంది.

-ఆంజనేయులు, సీఈఓ, ఖానాపురం

చైతన్యంతో మహిళల ఉన్నతి



సన్మాన గ్రహీతలతో ఎంపీడీఓ, పీఆర్టీయూ నాయకులు

నల్లబెల్లి : చైతన్యం పెంచుకోవడం ద్వారా మహిళలు ఉన్నత స్థాయికి చేరగలరని ఎంపీడీఓ నర్సింహమూర్తి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి సరస్వతి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడారు. సమాజంలో లింగవివక్షను రూపుమాపితే సమానత్వం సిద్ధిస్తుందని తెలిపారు. మహిళలు సమాజంలోని పరిస్థితులపై ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం మండలంలో విధులు నిర్వహిస్తున్న 67 మంది మహిళ ఉపాధ్యాయినులను శాలువాతో సత్కరించి పూలమొక్కలు బహూకరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నక్కిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి, రాజేశ్వరి, మండల కార్యదర్శి రజిత, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, భారతి, వసీం సుల్తానా, జ్యోతి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి పథకం



నల్లబెల్లి : మాట్లాడుతున్న అశోక్



చెన్నారావుపేట : బిల్లు అందిస్తున్న నాయకులు

నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు అర్హులందరికీ గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ వైనాల అశోక్ తెలిపారు. మండలంలోని నారక్కపేటలో పలువురికి ఆయన సోమవారం జీరో బిల్లు అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు గృహ జ్యోతి అమలు చేయనున్నట్టు తెలిపారు. ఏదైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ప్రతీ ఇంటికి ఆరు గ్యారంటీ పథకాలను అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కొలిపాక పైడి, అత్తె నవీన్, పాగుల కుమారస్వామి, సూరబోయిన రాంబాబు, వడ్లూరి రమేశ్, కోడూరి రాయసాబ్, బొడిగె కృష్ణ, దండెం రాజేశ్, ఇట్టబోయిన కోటి, మహ్మద్ హుస్సేన్, ఉప్పుల రాజు, సాంబయ్య, రంజిత్, శ్రీపతి కుమారస్వామి, దిడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామంలో పేదలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాదావత్ బాలు గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అంబాల రవి, మంద శంకర్, ఇండ్ల సునీల్, వంగపండ్ల చిన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం



ఖానాపురం : భూమి పూజ చేస్తున్న నాయకులు

ఖానాపురం : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలను ఇంటింటికీ అందిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో తలపెట్టిన గౌడ కులసంఘం భవణ నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే నిధుల నుంచి కుల సంఘ భవణ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, గ్రామ అధ్యక్షుడు భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండిలో..

అభివృద్ధి పనులు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని పొనకల్ పెద్ద చెరువు మరమ్మతు, మండల కేంద్రంలో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ, మందపల్లి, గోపాలపురం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్‌డీఎఫ్ నుంచి రూ.46 లక్షలు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, రాజేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్, ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, సొసైటీ చైర్మన్ మురహరి రవి ప్రారంభించగా చెరువుకొమ్ముతండాలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ రమాబాయి మైబూసింగ్ రాథోడ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అమ్మ రాజేశ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నార్లాపురం ఐలయ్య, కార్యదర్శి సురేశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాంబరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సునాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

'స్వయంకృషి' నిర్వాహకుడికి సన్మానం



నర్సంపేట : ప్రభాకర్‌ను సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం, వికాస తరంగిణి బాధ్యులు

నర్సంపేట : పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను మదర్స్‌ల్యాండ్ పాఠశాల యాజమాన్యం, వికాస తరంగిణి బాధ్యులు సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం, సమగ్ర అభివృద్ధికి సేవలు కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రమేశ్, వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ దాస్యం రంగనాథస్వామి, అధ్యక్షుడు ఎంవి.కృష్ణారావు, ఆర్థిక వికాస యతిపతి శ్రీధర్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, కళాకారుడు, సోషల్ వర్కర్ మొగిలిచర్ల రాము సేవక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధికి..



వర్ధన్నపేట : శేఖర్‌రావును సన్మానిస్తున్న మాలతి

వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఇటీవల నియమితులైన సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావును మండలంలోని దమ్మన్నపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కర్ర మాలతి-శ్రీనివాసరెడ్డి దంపతులు సోమవారం సన్మానించారు. తొలుత మాలతి-శ్రీనివాస్‌రెడ్డి దంపతులు శేఖర్‌రావుకు పూలబొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలతిరెడ్డి మాట్లాడారు. అధికార ప్రతినిధిగా శేఖర్‌రావు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఎస్సైకి..



పర్వతగిరి : ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

పర్వతగిరి : స్థానిక ఎస్సై గుగులోతు వెంకన్నను పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు సోమవారం సన్మానించారు. తొలుత ఎస్సైకి వారు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాసాని గోపాల్, జిల్లా ధర్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన



దుగ్గొండి : మండలంలోని మందపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఏసిక సాత్విక, ఉపాధ్యాయులుగా ఆకాశ్, సంజన, అక్షిత్, ఆశ్లేష, వర్షిత్, శ్రీరామ్ వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కర్ణకంటి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూకబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ కమిటీ అధ్యక్షుడు చెవ్వ మొగిలి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సమస్యను కలెక్టర్‌కు వివరించారు. గ్రామానికి చెందిన వీరగోని రమేశ్ దంపతులు ఆలయ భూమిని కబ్జా చేయడంతోపాటు చారిత్రక కట్టడాలను నేలకూల్చేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. ఆలయ భూమిని కాపాడాలని, కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు కద్దూరి సంపత్, వర్కింగ్ ప్రసిడెంట్ కక్కెర్ల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి పెండ్లి పురుషోత్తంరెడ్డి, గూడ విజయ్, పెండ్లి రమేశ్, పొన్నాల హరీశ్, తదితరులు పాల్గొన్నారు.



సంగెం : ఫిర్యాదు చేస్తున్న మొగిళి, గ్రామస్తులు

భూఆక్రమణపై దళితులు..

పర్వతగిరి : మండలంలోని దౌలత్‌నగర్‌కు చెందిన సుమారు 40 మంది దళితులు తమకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిన 40 ఎకరాల భూమిని కౌలు పేరుతో మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్‌రావు ఆక్రమించాడని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. తమ భూమి తమకు ఇప్పించాలని కోరారు.

యువత ఆర్థిక ప్రగతి సాధించాలి



రాయపర్తి : యువత సన్మార్గంలో పయనిస్తూ ఉపాధి అవకాశాలు పొందుతూ ఆర్థిక ప్రగతి సాధించాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో జేఎస్.యాకూబ్ పాషా పేరుతో ఏర్పాటు చేసిన ఆటోమొబైల్ షాప్‌ను సోమవారం సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మజీద్-ఏ-నూర్ సదర్ హుస్సేన్, పోగులకొండ వేణు, సలీం, షకీల్, అక్బర్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నర్సంపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన వివిధ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్టు ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలిపారు. సదరు విద్యార్థినులను కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ నవీన్, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్ సుమతి, సభ్యులు డాక్టర్ ప్రసూన, శైలజ కళాశాలలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో బీఏ మొదటి సంవత్సర విద్యార్థిని హర్షిని మొదటి, బీఎస్సీ (బీజెడ్సీ) రెండో సంవత్సర విద్యార్థిని రెండో స్థానంలో శిరీష్మా నిలిచినట్టు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో బీఎస్సీ (ఎంపీసీ) తృతీయ సంవత్సర విద్యార్థిని రచన మొదటి, బీఎస్సీ (బీజెడ్సీ) రెండో సంవత్సర విద్యార్థిని హర్షిత రెండో స్థానం సాధించినట్టు చెప్పారు. విద్యార్థినులు జిల్లా మహిళా, శిశు సంక్షేమ కార్యాలయ అధికారి శారద, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని తెలిపారు.

'ఎమ్మెల్సీగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా'



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న క్రాంతికుమార్

రాయపర్తి : పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా తనను రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని అభ్యర్థి చంద్ర క్రాంతికుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులను సోమవారం కలిసి ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీల నాయకులు హామీలు ఇచ్చి మోసం చేసేందుకు వస్తారని చెప్పారు. వారిని నమ్మి మోసపోవద్దని కోరారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఓటర్లు తనకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఎంహెచ్‌డీ కమిటీల ఎన్నిక

ఐనవోలు : మాదిగ హక్కుల దండోరా(ఎంహెచ్‌డీ) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ ఆధ్వర్యంలో మండల పురుషుల, స్త్రీల కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. పురుషుల కమిటీ అధ్యక్షుడిగా కొత్తూరి రమేష్ జాన్సన్, ఉపాధ్యక్షుడిగా బరిగల ఇస్సా, ప్రధానకార్యదర్శిగా అరూరి మధు, కార్యదర్శిగా కంజర్ల మహేష్‌తోపాటు బి.మహేష్, ప్రశాంత్, సదానందం, బాబు, భిక్షపతి, దయాకర్, నాగరాజు, ముత్యాలు ఎన్నికయ్యారు. అలాగే మహిళా కమిటీ మండల అధ్యక్షురాలుగా తాటికాయల పూల, ప్రధానకార్యదర్శిగా లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా కళావతి, కార్యదర్శిగా రేణుక, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మిను ఎన్నుకున్నట్లు ప్రదీప్ వెల్లడించారు.

'బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి'

గూడూరు: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని రాష్ట్ర నాయకుడు భీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పక్షాన ఉన్నారని, కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అదేవిధంగా కొంత మంది స్వార్థపరులు ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీ పేరుతో లాభపడి, ఇప్పుడు తిరిగి స్వార్థంతో పార్టీ మారేందుకు చూస్తున్నారని తెలిసిందన్నారు. మొదటి నుంచి పార్టీలో పనిచేసిన వారికే గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, బోడ కిషన్, జలగం సంపత్‌రావు, యశ్‌పాల్‌రెడ్డి, కాల్సాని వేణుగోపాల్‌రెడ్డి, సోము నాయక్, రహీంపాష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

● మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేలా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తోందని తెలిపారు. అచరణలో సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను మరిపించే ప్రయత్నం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టి చిత్రహింసలు పెడుతోందని ఆరోపించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రజాసంక్షేమానికి బాటలు పడ్డాయన్నారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు యాదగిరి, నరేష్, మనోహర్, లలిత, అన్నపూర్ణ, ఎంపీటీసీ రజనీకర్‌రెడ్డి, నాయకులు గణేశ్, అంకూస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తొర్రూరు: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య తెలిపారు. పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ అనుబంధ జీపీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అధికార పార్టీ నాయకులకు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. వెంకటయ్య మాట్లాడుతూ.. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏడు మాసాల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలన్నారు.